విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 17, అక్టోబరు 2025

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకుల ధర్నా

విశాలాంధ్ర-రాయదుర్గం : పట్టణంలోని కాలేజీ బీసీ హాస్టల్‌లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ విద్యార్థులతో కలిసి బీసీ హాస్టల్లో గురువారం ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి అంజనేయులు ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా ఉపా అధ్యక్షులు బంగి శివ మాట్లాడుతూ దసరా సెలవులు అనంతరం 5 తేదీన హాస్టల్స్ ప్రారంభించిన తర్వాత మూడు పూటల ఫేషియల్ విద్యార్థుల దగ్గర వేయించుకొని వారికి టిఫిన్ భోజనాలు హాస్టల్ యాజమాన్యం పెట్టలేదన్నారు. ఒక్కోరోజు మూడు గంటలైనా విద్యార్థులకు భోజనం పెట్టని హాస్టల్స్ సిబ్బందిపైన విద్యార్థి సంఘాలు మండిపడ్డారు. టిఫిన్ భోజనం పెట్టాలని విద్యార్థులు అడిగితే బయటకు వెళ్లి తినాలని వార్డెన్ వంటమనిషి చెప్పారన్నారు. విద్యార్థులతో వంట పనులు చేయించారన్నారు. కూరగాయలు పాటు ఇతర వ్యక్తి చాకిరి చేయించారన్నారు. సన్న బియ్యంలో పురుగులు. వస్తున్నాయి. ఇలా సమస్యలు ఉన్నాయని ఎవరికి కూడా చెప్పకూడదని విద్యార్థులను బెదిరిస్తున్న వార్డెన్ ను నిలదీశారు. తాగునీటిని వార్డెన్ విద్యార్థులతో తెప్పిస్తున్నారని మండిపడ్డారు. ఇలా అనేక రకాల సమస్యలతో రాయదుర్గం ప్రభుత్వ బీసీ కాలేజ్ హాస్టల్‌లో విపరీతమైన సమస్యలు నెలకొన్నాయి ఆవేదన వ్యక్తపరిచారు. ఇదేంటి అని వార్డెన్ ని అడగగా మొదటిసారి తప్పుగా అవకాశం ఇవ్వాలన్నారు. వార్డెన్ గతంలో ఈ హాస్టల్లో సమస్యలు అనేవి లేవు కానీ ఈ వార్డెన్ వచ్చినప్పటి నుంచి విద్యార్థులకు ఇతరులకు సరైన సమాధానం చెప్పడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. మూడు రోజుల నుంచి మొదటి సంవత్సరం డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వాలని విద్యార్థి సంఘాల నాయకులు వార్డెన్ కోరిన పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ సమస్యలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తక్షణమే వార్డెన్ సస్పెండ్ చేయాలని బీసీ వెల్ఫేర్ శాఖ ఉన్నతాధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు. మున్న. రాందాస్ బాలు. హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లులో మైనార్టీ స్కూల్ వెంటనే ప్రారంభించాలి..

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలో మైనార్టీ స్కూల్ ను అలాగే వివిధ సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆలమ్ నవాజ్, ఫిరోజ్ అలీ ఖాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదుట మూడవ రోజు సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆలం నమాజ్, ఫిరోజ్ అలీ ఖాన్ హాజరై కాంగ్రెస్ పార్టీ జిల్లా తరఫున పూర్తి మద్దతు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో స్థానిక సమస్యలను మైనార్టీ స్కూలును వెంటనే పరిష్కరించాలని అన్నారు. బళ్ళారి రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి, కసాపురం రోడ్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి, గుత్తి గుంతకల్ జాతీయ రహదారి రోడ్లను ఉరవకొండ ఆలూరు రోడ్లను రిపేర్ చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని చెప్పుకుంటున్నారు... తప్ప ఏమీ చేయడం లేదని అన్నారు. పట్టణంలో బీరప్ప సర్కిల్ నుంచి బళ్లారి రోడ్డు మోకాలి లోతు వరకు రోడ్లు గుంతలుగా మారాయని అన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకోని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాజా గరీబ్ నవాజ్ కమిటీ చైర్మన్ అబ్దుల్ మాలిక్ సబ్, కాంగ్రెస్ డిసిస్ జనరల్ సెక్రెటరీ నబి రసూల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

రహదారులపై మొక్కజొన్న ఇబ్బందుల్లో వాహనదారులు

విశాలాంధ్ర-రాయదుర్గం: రోడ్లపై ఇరువైపులా రహదారులపై రైతులు మొక్కజొన్న ఆరబెట్టడంతో వాహనదారులకు కష్టాలు తలెత్తుతున్నాయి రాయదుర్గం నుండి భూప సముద్రం వెళ్లే రహదారిలో పరిసర గ్రామాల్లో పంట కోతల అనంతరం మొక్కజొన్న ఎండబెట్టే పనులు జోరుగా సాగుతున్నాయి. ఎండలు పడుతున్న రోజుల్లో రైతులు తమ పంటను రక్షించుకోవడానికి రహదారుల అంచుల్లో మొక్కజొన్న గింజలను పరచి ఎండబెడుతున్నారు. ఇది ప్రతి సంవత్సరం పంట సీజన్‌లో కనిపించే సాధారణ దృశ్యం అయినా ఈసారి పరిమాణం ఎక్కువగా ఉండటంతో వాహనదారులకు పెద్ద ఇబ్బంది కలుగుతోంది. రహదారి వెడల్పు తగ్గిపోవడంతో వాహనాలు దాటడం కష్టంగా మారింది. మోటార్‌సైకిళ్లు ఆటోలు, ట్రాక్టర్లు ఒక్క సారి గుండా వెళ్లడానికి కూడా సవాలు అవుతోంది. పక్కనే రైతులు బస్తాలు ప్లాస్టిక్ షీట్లు ఉంచడంతో రహదారి మరింత ఇరుకుగా మారింది.పంటను ఇంట్లో ఎండబెట్టే స్థలం లేదు, అందుకే రోడ్డుపైనే ఎండబెట్టాలి తప్ప మరో మార్గం లేదు అని రైతులు ఆవేదన పడుతున్నారు వాన పడితే పంట పాడైపోతుందనే భయంతో రైతులు త్వరగా ఎండబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు వాహనదారులు మాత్రం ప్రభుత్వాన్ని దృష్టి సారించాలని కోరుతున్నారు. రహదారుల పక్కన ఎండబెట్టడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రివేళల్లో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపించవు. అధికారులు కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహన ధరలు స్థానికులు కోరుచున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంట ఎండబెట్టడానికి సరైన సదుపా యాలు లేకపోవడం ప్రధాన కారణంగా చెప్పబడుతోంది. రైతులకు సమీపంలోని మార్కెట్ యార్డులు లేదా ప్రభుత్వ భూముల్లో తాత్కాలిక ఎండబెట్టే ప్రదేశాలను కేటాయిస్తే, రహదారులపై ఇలాంటి ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంది. రైతులకూ, రహదారులకూ సమాన రక్షణ అవసరం అని ప్రజలు భావిస్తున్నారు. వ్యవసాయ

నేడు విలేకరులకు శిక్షణ తరగతులు

సమాచారం సేకరణ, రిపోర్టింగ్ నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-రాయదుర్గం జిల్లా గ్రామీణ విలేకరులకు శుక్రవారం నుండి రెండు రోజుల పాటు రాయదుర్గం పట్టణంలో ఏపీయుడబ్ల్యూజె, సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, షేక్ మహమ్మద్ ఆయుఫ్ తెలిపారు. పట్టణంలోని తృప్తి గ్రాండ్ ఫంక్షన్ హాల్ వేదిక కానుంది. ఈ శిక్షణా తరగతులను సి.ఆర్. ప్రెస్ అకాడమి చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ప్రారంభిస్తారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎపియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు, విశాలాంధ్ర బ్రాంచ్ మేనేజర్ నాగరాజు, రెండవ రోజు ముగింపు సభకు రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విఫ్ కాలువ శ్రీనివాసులు శిక్షణ ప్రారంబిస్తారని తెలిపారు కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు, మీడియా విశ్లేషకులు పాల్గొని, వార్త సేకరణ, రిపోర్టింగ్ పద్ధతులు, ఫోటో జర్నలిజం, ఆన్‌లైన్ మీడియా నైపుణ్యాలు, ఎడిటింగ్ టెక్నిక్స్ వంటి అంశాలపై మార్గదర్శనం గ్రామీణ విలేకరులకు ఇవ్వనున్నారు. జిల్లాలోని అన్ని మీడియా విద్యార్థులు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. జర్నలిజం వృత్తిలో నిష్పక్షపాత దృక్పథం, ప్రజల సమస్యలపై సమగ్ర రిపోర్టింగ్ అవసరమని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో వార్తా ప్రమాణాలను కాపాడటం ఎంతో ముఖ్యమని అన్నారు. వార్తా విలేకరుల నైపుణ్యాల పెంపు కోసం ఈ శిక్షణా తరగతులు రెండు రోజులుఏర్పాటు చేసామన్నారు ప్రతి జర్నలిస్టు పాల్గొని నైపుణ్యం పొందాలని తెలిపారు.

సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: సమతుల్య ఆహారంతో .. సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు అని ఎస్ వి డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ చక్రధర్ రెడ్డి, ప్రిన్సిపల్ డా . ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కళాశాలలో ఆహార సముతుల్యం, ఆరోగ్య జీవన విధానంలో ఎదురవుతున్న సవాళ్లపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పివి కె కె పీజీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. ఆహారంలో ప్రకృతితో ముడిపడి ఉన్న పండ్లు, కూరగాయలు, మొలకెత్తిన విత్తనాలు, తృణధాన్యాలు, తేలికపాటి మాంసకృతులు తీసుకోవాలని సూచించారు. జీవన విధానంలో వ్యాయామం , ఆహార నియమాలు జీవన ప్రమాణాల మెరుగుకు తోడ్పాటును అందిస్తుంది అన్నారు. ఈ సెమినార్ లో తొలి బహుమతిని పీజీ కళాశాల వృక్షశాస్త్ర విద్యార్థులు శ్రీలక్ష్మి, తేజస్విని, ఎన్ .సరిత, కుమారి బృందం ప్రజెంటేషన్లో నమూనాలను కళాశాల అధ్యాపకురాలు నీలు పర్యవేక్షణలో సంక్షిప్తంగా వివరించారు. కైవసం చేసుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులను పివి కె కెపీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మునికృష్ణారెడ్డి అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ఆరోగ్య జీవన రుగ్మతల రక్షణకు అత్యధిక ఖర్చులు చేస్తూ.. ఆరోగ్య జీవన ప్రమాణాలను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు.

వ్యాపార నైపుణ్యంపై అవగాహన

విశాలాంధ్ర-గుంతకల్లు : స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో కళాశాల వాణిజ్య విభాగం ఇన్చార్జ్ డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డా.ఎ.లక్ష్మయ్య అధ్యక్షతన, స్థానిక మున్సిపల్ మెప్మా సౌజన్యంతో విద్యార్థులకు పారిశ్రామిక ఔత్సాహికత అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథి డి.మద్దయ్య, ఏపీ టిట్కో గుంతకల్ మున్సిపాలిటీ వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ప్రస్తుతం మార్కెట్లో సంచలం సృష్టిస్తున్న ఏఐ టూల్స్ ద్వారా స్కిల్స్‌ని అప్డేట్ చేసుకొని వ్యాపార నైపుణ్యాలను మెరుగుపరచుకొని, రాబోవు రోజుల్లో మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని అన్నారు. అలాగే కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపల్ ఏ.లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆలోచనలు ఆవిష్కరణ ద్వారా ఆర్థిక వనరులను ఏ విధంగా సమకూర్చుకోవాలో సవివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.కే.గోపినాయక్, డా.ఆర్ నాగరాజు, జమీల బిబి, ఎస్.ఎ.అల్తాఫ్, కే రాజశేఖర్, బి.శివ ప్రసాద్, జహారుల్ల పాల్గొన్నారు.

బాలికలకు భద్రత కల్పిద్దాం

విశాలాంధ్ర-రాప్తాడు : నేటి సమాజం అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఎక్కడోచోట బాలికలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, వాటికి అడ్డుకట్ట వేసి భద్రత కల్పించేందుకు ప్రభుత్వ చట్టాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పిద్దామని రాప్తాడు పీ. హెచ్.సి. సీహెచ్ఓ శివప్రసాద్ అన్నారు. రాప్తాడు కేజీబీవీలో గురువారం బాలికలను రక్షించుకుందాం అనే అంశంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సీహెచ్ఓ శివప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ పురుష నిష్పత్తి సమంగా లేకపోవడంతో లైంగిక వేధింపులు, అత్యాచారాలు జరిగే అవకాశము వుంటుందన్నారు. ప్రతి పురుషుడు తన భార్య వేరొకరి కూతురని, తన కూతురు భవిష్యత్తులో ఇంకొకరి భార్య అని భావించేలా చైతన్యం ఉండాలన్నారు. స్కానింగ్ సెంటర్‌లలో లింగ నిర్ధారణ చట్టం కఠినంగా ఉన్నప్పుడే భ్రూణ హత్యలు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ ముత్యాలమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత, ఎంపీహెచ్ఎస్ అరుణ, ఎం.ఎల్.హెచ్.పి లక్ష్మీ, ఎంపీ హెచ్ఏ నారాయణ స్వామి పాల్గొన్నారు.

ఆపరేషన్ సమయంలో నొప్పిని నివారించే సంజీవని అనస్తీషియా

విశాలాంధ్ర-అనంతపురం: అనస్తీసియా విభాగాధిపతి డాక్టర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం.విజయశ్రీ,ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరిండెంట్ ఆచార్య డాక్టర్ కేఎల్ సుబ్రహ్మణ్యంలు గురువారం ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక శస్త్ర చికిత్సలలో అనస్థీషియా నొప్పిని నివారించడంలో ఎంతో కీలకపాత్ర వహిస్తుంది, అనస్థీషియా వైద్యుల సేవలు అభినందనీయం అని పేర్కొన్నారు. అక్టోబర్ 16, 1846 బోస్టన్‌లోని మసాచు సెట్స్ ఆసుపత్రిలో ఈథర్ అనే రసాయన పదార్థాన్ని శస్త్ర చికిత్స సమయంలో నొప్పిని నివారించడానికి ఉపయోగించవచ్చని మొట్టమొదటిసారిగా కనుగొన్నారని పేర్కొన్నారు. అత్యాధునిక శస్త్ర చికిత్సలు కూడా ఎటు వంటి మరణాలు సంభవించకుండా విజయ వంతంగా చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనస్తీసియా విభాగానికి హెచ్ఓడి నవీన్‌కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ టి.మధుసూదన్, జి.శ్రీహరి బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ పద్మా బాయ్, గంగాధర్ రెడ్డి, ఎదు భూషణ్, వేమన నాయక్, సోమశేఖర్, హరికృష్ణ, జ్యోత్స్న, ఆదిలక్ష్మి, తులసి, శేలియా దేని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలిత భవాని, డాక్టర్ సుమన గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్.ఈ.ఈ.ఓగా పదోన్నతి పొందిన త్యాగరాజు

విశాలాంధ్ర-అనంతపురం : జిల్లావైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మాస్ మీడియా విభాగం నందు డిప్యూటీ డెమోగా పనిచేయుచున్న ఎం.త్యాగరాజు పదోన్నతిపై ఇదే కార్యాలయంలో పిఓ డిటి విభాగం నందు హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఎక్సటెన్షన్ ఆఫీసర్‌గా (హెచ్‌ఈఈఓ) పదవీ బాధ్యతలను గురువారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా పిఓ డి టి డా.సురేష్ బాబును కలిసి రిపోర్ట్ చేసుకొన్నారు పదోన్నతి పొందిన త్యాగరాజు ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి, కార్యాలయంలోని పలు విభాగాల అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశుగణన అభివృద్ధి అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో శుక్రవారం బొమ్మనహళ్ పశు వైద్యశాల వద్ద ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నట్లు గురువారం పశు వైద్యాధికారి వెంకట్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో ఎదకు రాని పశువులు,పలుమార్లు ఎదసూది వేసినప్పటికీ కట్టని పశువులు,ఇతర ఏ విధమైన గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న పశువులకు ఉచితంగా పరీక్షలు, చికిత్సలు, హార్మోన్, మినరల్ ఇంజక్షన్లు ఇస్తామని, పాడి రైతులందరూ తమ పశువులను తీసుకువచ్చి లబ్ధి పొందాలని సూచించారు.

వైసీపీ వాణిజ్య విభాగం పట్టణ అధ్యక్షుడిగా గందోడి మారేష్



విశాలాంధ్ర-ఉరవకొండ : వైసీపీ ఉరవకొండ వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన గందోడి మారేష్‌ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. గురువారం మారేష్ విలేకరులతో మాట్లాడుతూ తనను వాణిజ్య విభాగం పట్టణ అధ్యక్షులుగా నియమించిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి తనుకు అధ్యక్ష పదవి రావడానికి కృషిచేసిన నియోజక వర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రణయ్‌రెడ్డికి కృతజ్ఞత తెలియజేశారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

యాడికిలో ఘనంగా గార్మి పండగ

విశాలాంధ్ర-యాడికి: స్థానిక కోన రోడ్డులోని ఈద్గా మైదానం వద్ద ఉన్న దస్తగిరి స్వామి కట్ట వద్ద గురువారం ముస్లిం సోదరులు గార్మి పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దస్తగిరి స్వాముల వారికి భక్తితో ప్రత్యేకంగా చదివింపులు చేశారు. అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు కార్యక్రమంలో జిలాన్ భాష, చోట కాజా, నూర్ భాషా, పేక్షావలి ,కున్ను, బదా కాజా, చాంద్ బాషా, అనీఫ్ పాల్గొన్నారు.

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్‌గా డి.పుల్లయ్య ఎంపిక..

అవార్డు, సర్టిఫికెట్ స్వీకరణ

విశాలాంధ్ర - అనంతపురం : శ్రీ గంప నాగేశ్వరరావు స్థాపించిన ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 28 రోజులపాటు ఆన్‌లైన్‌లో రెండు రోజులపాటు ఆఫ్‌లైన్‌లో జరిగిన శిక్షణ తరగతుల్లో అనంతపురం జిల్లా తరఫున పెద్దవడుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు, రాష్ట్ర ఆంగ్ల రిసోర్స్ పర్సన్ డి. పుల్లయ్య పాల్గొని ఉత్తమ ట్రైనర్‌గా ఎంపికయ్యారు. ఇంపాక్ట్ ఫౌండర్ నాగేశ్వరరావు, నేషనల్ హెడ్ బోర్డ్ ఆది, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరి చేతుల మీదుగా సర్టిఫికెట్, బ్యాడ్జిని అందుకున్నారు. అలాగే టీం అసైన్మెంట్స్ నోట్స్ విభాగంలో కూడా ప్రథమ స్థానంలో నిలిచారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా "ఇంటికో స్పీకర్ ఊరికో ట్రైనర్ " అనే గంపాగారి నినాదంతో సామాజిక స్ఫూర్తితో రానున్న రోజుల్లో వందలాది విద్య సంస్థలోని వేలాదిమంది పేద విద్యార్థి విద్యార్థినీలకు వ్యక్తిత్వ వికాసం, లక్ష్య నిర్దేశనం, సమయ నిర్వహణ, జీవనోపాధి మార్గదర్శకత్వం, చరవాణి వ్యసనం, సామాజిక మాధ్యమాల ప్రభావం, 21వ శతాబ్దపు నైపుణ్యాలు, పొగాకు మత్తు పదార్థాల రహిత సమాజం వంటి అంశాలపై జిల్లా ఉన్నతాధికారుల అనుమతితో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని డి.పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ ప్రసాద్ బాబు, మండల విద్యాధికారి గురు ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు లు డి.పుల్లయ్యను ప్రశంసించారు.

ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు వాల్మీకి కుటుంబ సభ్యులు తెల్లవారుజామునే వాల్మీకి విగ్రహానికి పాలాభిషేకం, పూలాభిషేకం, కుంకుమార్చన నిర్వహించి, అనంతరం అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తాదులకు అన్న ప్రసాదాలు, తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. మధ్యాహ్నం గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామంలో జ్యోతి ప్రజ్వల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వై పి రమేష్ హాజరై మాట్లాడుతూ వాల్మీకులు అన్ని రంగాల్లో రాణించాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని, ఎస్టి సాధన కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్డీవో ఈశ్వరయ్య,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పూజారి ధనుంజయ, ఊటంకి రామాంజనేయులు, బంట్రోతి మంజు, యాలేటి మనోహర్, అంగడి రామలింగ, ఎస్సీ సెల్ నాయకులు కొల్లాపూర్ అప్ప, నారాయణ, ఒంటిమిది సత్తి, తలారి సురేష్, బావికట్టు మంజు పాల్గొన్నారు.

మురికి కాలువకు సైడ్ కాలువ ఏర్పాటు

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని కూడేరు బస్టాండ్ యందు గత కొద్ది రోజుల నుండి డ్రైనేజీ మురికి కాలవ నుండి నీరు బయటకు ప్రవహించడంతో స్థానిక గ్రామ ప్రజలకు ప్రయాణం చేసే ప్రజలకుఇబ్బందికరంగా ఉండడంతో గురువారం కూడేరు సర్పంచ్ లలితమ్మ పనులు సేయించారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చు కొన్నారు.

సమతులాహారం కోసం ప్రజల్లో చైతన్యరేఖ

విశాలాంధ్ర-విడపనకల్లు: పి.కొట్టాలపల్లి సెక్టర్లు వి.కొత్తకోట గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ మహా కార్యక్రమం ద్వారా సమతులాహారం బాల్య దశలో ఆరోగ్య సంరక్షణ, రక్తహీనత నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉప్పు, చక్కెర నూనె వంటి పదార్థాలు తక్కువగా వాడాలని సూచించారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, అంగన్వాడి టీచర్, ఆయాలు, ఆశా వర్కర్, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: జాతీయ రహదారి 544డి వెళ్లే రహదారుల్లో రైతులకు రహదారి ఏర్పాటు చేసే కాంట్రాక్టరు సమస్యలను పరిష్కరించాలని అస్మిత్ రెడ్డి కలెక్టర్ ఏ ఆనంద్‌కు తెలియ చెప్పారు. గురువారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాకు విచ్చేసిన కలెక్టర్‌ని ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి 544డి కి సంబంధించి ముచ్చుకోట, ఎరగుంటపల్లి, బుగ్గ, పులిప్రొద్దుటూరు తదితర గ్రామాలలో ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ల్యాండ్ ఆక్వేషన్ కి స్పెషల్ ఆఫీసర్ ని కేటాయించి త్వరగా రహదారి సమస్యను పరిష్కరించి, జాతీయ రహదారిని పూర్తి చేయిస్తామని భరోసా ఇచ్చారు.

రైలు కిందపడి మహిళ మృతి

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో మతిస్థిమితం లేని మహిళ రైలు కింద పడి మృతి చెందినట్లు గురువారం గుత్తి రైల్వే పోలీసులు తెలిపారు. రాయల చెరువు గ్రామానికి చెందిన దస్తగిరి, మద్దిలేటమ్మ(40) భార్యాభర్తలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. మద్దిలేటమ్మ ఆరు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మతిస్థిమితం లేకుండా ఉన్నది వ్యవసాయ పనుల నిమిత్తం తోట వద్దకు వెళ్లిన దస్తగిరి ఇంటి నుండి మద్దిలేటమ్మ ఇంటి నుండి వెళ్లడంతో రైలు పట్టాలపై తిరుగుతూ ఎదురుగా వచ్చిన రైలు ఢీకొనడంతో రైలు కిందపడి మృతి చెందింది. గుత్తి రైల్వే ఏఎస్ఐ కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే జయరాం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామిడి: పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కూటమి నాయకులు ఘనంగా గురువారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదిన వేడుకలు నిర్వహించారు. శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. నాయకులు ప్రభాకర్ చౌదరి, శ్రీనివాసరెడ్డి, సంజీవ, గౌస్ పిరా, మండ్ల రాజు, మీడియా ద్వారా మాట్లాడుతూ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుత్తికి నీళ్లు తేవడం, రూ.250 కోట్లతో నీటి సమస్య పరిష్కారం, కసాపురం ఆలయ అభివృద్ధి పనులు చేశారని కొనియాడారు.

మెట్టు గోవిందరెడ్డికి పరామర్శ..

విశాలాంధ్ర-కణేకల్లు: రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి అనారోగ్య కారణంగా బెంగళూరు కార్పొరేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకుని , డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చిన సందర్భంగా బెంగళూరులో వారి నివాసానికి చేరుకుని మెట్టు గోవిందరెడ్డి పరామర్శించారు. నాయకులు మాట్లాడుతూ. మెట్టు గోవిందరెడ్డి డాక్టర్ సూచించిన మేరకు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోని త్వరగా కోలుకొని తిరిగి పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోని, త్వరగా కోలుకొని, తిరిగి పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటానని ప్రతి కార్యకర్తకు నాయకులకు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి ఆలెరి రాజగోపాల్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ఎస్సీఈసీ సభ్యులు గౌని ఉపేంద్ర రెడ్డి, పైనేటి తిమ్మప్ప చౌదరి,రామాంజినేయలు, మేకల శ్రీనివాసులు, గోవర్ధన్, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: సమాజంలో స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మహిళల పట్ల జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు, అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలం చెందాయని, ఏపీ మహిళా సమైక్య అనంత జిల్లా కార్యదర్శి, ఏ.పద్మావతి ధ్వజమెత్తారు. గురువారం స్థానిక కళామందిరంలో ఏపీ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి, ఎ.పద్మావతి, మహిళా సమైక్య నాయకులు విలేకరులతో మాట్లాడుతూ. ఆనాడు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగా బేటీ పడావో బేటి బచావో అన్న మాటలు పాలకులు పత్రికలకే పరిమితం చేశారన్నారు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై అరాచకాలు, దాడులు, దేవాలయాలలో హత్యలు, దాడులు, కొందరు చేస్తూ ఉంటే, బిజెపి ప్రభుత్వం చూసీచూడనట్టు వ్యవహరించడం బాధాకరమన్నారు. మహిళల చట్టాలను అమలుపరచడంలో విఫలమైందని ఘాటుగా విమర్శించారు. ఏపీలో పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అని మహిళలను వంటింటికే పరిమితం కావాలని, పునర్ వివాహాలు చేసుకోవద్దని, మహిళలకు విద్య అవసరం లేదని, సతీ సహగమనం శాస్త్రబద్ధం అనడం దుర్మార్గం అన్నారు. అధికారంలోకి రాకమును 30 వేల మహిళలు రాష్ట్రంలో అదృశ్యం అయ్యారని, అధికారంలోకి వచ్చాక అదృశ్యమైన మహిళల పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని పవన్‌ను సూటిగా ప్రశ్నించారు. జిల్లాలోని ఏడు గుర్రాల పల్లెలో ఓ బాలికపై అత్యాచార ఘటన పైన ఇంతవరకు ప్రభుత్వాలు ఏ చర్యలు తీసుకున్నారని నీలదీశారు. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలసడం, మత్తుపదార్థాలు, గంజాయితోనే మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు చోటు చేసుకున్నయని గుర్తు చేశారు. ప్రభుత్వం మద్యం షాపులు, బెల్ట్ షాపులును ఆదాయ వనరులుగా చూస్తుందే తప్ప, మహిళలకు గౌరవప్రదంగా తిరిగే పరిస్థితి లేదన్నారు. మహిళలకు భద్రత రక్షణ లేదన్నారు. త్వరలో పోరాటాలను లేవదీస్తామని ఘాటుగా హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళ సమైక్య నాయకులు, లక్ష్మీదేవి, అనీస, బి.జానకి, కవిత, వి.జానకి, బాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: మహీంద్ర టవర్స్, పి.కె. కుర్నే చౌక్, వర్లి, ముంబయి, మహారాష్ట్ర-400 018
CIN - U65922MH2007PLC169791

మేము 16-01-2026 వ తేదీ నుండి ఈ క్రింద తెలిపిన బ్రాంచీలు మెర్జ్ కాబోవుచున్నవని తెలియజేయుచున్నాము

షిఫ్టింగ్ బ్రాంచి యొక్క చిరునామా

మూసివేయు బ్రాంచి	షిఫ్టింగ్ చేయు బ్రాంచి
అనంతపూర్: మొదటి అంతస్తు, సర్వే నెం.94/2 అఫ్ ఫ్లాట్ నెం.17,18,19 పాపంపేట డివిజన్, యం.కె.బి. మొబైల్స్, బళ్ళారి రోడ్, మసీదు ఎదురు, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్-515004	డోర్ నెం.11-1-168/1, మొదటి అంతస్తు, మేడ రామయ్య మాన్షన్, సప్తగిరి సర్కిల్ దగ్గర, కెవిబి బ్యాంక్ పైన, సుభాష్ రోడ్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్-515004.

మూసివేయు & మెర్జిచేయు బ్రాంచీలు

కళ్యాణదుర్గం-యంఆర్‌హెచ్‌యఫ్‌యల్ గ్రౌండ్ ఫ్లోర్, గుప్తా కాంప్లెక్స్, బళ్ళారి రోడ్ దగ్గర, హీరో షోరూం ప్రక్కన, కళ్యాణదుర్గం, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్-515761	అనంతపూర్: డోర్ నెం.11-1-168/1, మొదటి అంతస్తు, మేడ రామయ్య మాన్షన్, సప్తగిరి సర్కిల్ దగ్గర, కెవిబి బ్యాంక్ పైన, సుభాష్ రోడ్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్-515005.

పైన సూచించిన తేదీ తర్వాత పైన తెలిపిన 2 బ్రాంచీల కార్యకలాపములు నిలిపి వేయుటమైనది ఖాతాదారులు అందరికి తెలియజేయునది ఏమనగా అన్ని సదుపాయములు అనగా లోన్, ఇయంఐ చెల్లింపులు మొ॥ వాటి కొరకు పై తెలుపబడిన మెర్జిచేయబడిన బ్రాంచిల యందు సంప్రదించగలరు.

తేది: 17-10-2025 — అధీకృత అధికారి, మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 17, అక్టోబరు 2025

వేర్వేరు ఘటనల్లో ముగ్గురు దుర్మరణం

ముందున్న లారీని ఢీకొని డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో వైశాలి జంక్షన్ నుంచి బెంగళూరు వైపు శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి కి ఎదురుగా ఒక ఐచర్ బిస్కెట్లు లోడ్ వేసుకొని వెళుతూ ఉండగా లారీని ఓవర్ టేక్ చేయబోయి లారీని వెనకనుంచి ఢీకొనగా ఈ ప్రమాదంలో ఐచర్ లో ఇద్దరు ఉండగా,వారు తండ్రి, కొడుకు కావడం విశేషం,అందులో డ్రైవర్ తండ్రి సేవేనాయక్,కొడుకు రమేష్ నాయక్ 34 సంవత్సరాలు ఈ ప్రమాదంలో మరణించినాడు.. వీరిది తెలంగాణ రాష్ట్రం షాద్ నగర్, రమేష్ నాయక్ మృతి దేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించగా పెనుకొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. రమేష్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి వారి స్వగ్రామానికి వెళ్లడానికి మండల బంజారా సంఘం అధ్యక్షుడు గంగాధర్ నాయక్ అంబులెన్స్ను మాట్లాడి శవాన్ని తరలించడానికి తగిన ఏర్పాట్లు చేశాడు.

ఉన్నత ఉద్యోగం రాలేదని ఆత్మహత్య

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని రైల్వే క్వాటర్స్‌లో నివాసముంటున్న

రాజస్థానుకు చెందిన లోకేష్ మీనన్ అనే వ్యక్తి గురువారం తన ఉన్న క్వార్టర్స్‌లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల తెలిపిన వివరాలు.. మీనన్ రైల్వే ట్రాకర్‌గా పని చేస్తూ ఉన్నాడు ఇతనికి గత సంవత్సరం క్రితం పెళ్లైంది. భార్యను గత నెల క్రితమే పుట్టింటికి పంం ఉన్నత ఉద్యోగం కోసం చదువుతుండగా ఉద్యోగం రాలేదని మనస్తాపం తో ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఆటో బోల్తా పడి బాలుడు మృతి

బాబయ్య దర్గా దర్శనానికి వస్తూ విషాదం

విశాలాంధ్ర-పెనుకొండ:

పెనుకొండలో పేరుగాంచిన బాబయ్య స్వామి దర్గా దర్శనాని కోసం ధర్మ వరం నుంచి పెనుగొండకు వస్తున్న ఆటో పెద్ద చెరువు కట్ట ఆంజనేయ స్వామి గుడి వద్ద అదుపుతప్పి బోల్తాపడడంతో అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మందిలో ఇర్షాద్ (11)) అక్కడికక్కడే మృతి చెందాడు అందులో ప్రయాణిస్తున్న ఐదు మందికి గాయాలు కాగా వీరిని వెంటనే పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు, కియా ఇండస్ట్రియల్ పోలీస్ సిబ్బంది కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సోలార్ ఏర్పాటుకు భూములను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టు స్థాపనకు కలెక్టర్ శ్యాం ప్రసాద్ బుధవారం ధనియానిచెరువు పంచాయతీ పరిధిలో పలు భూభాగాలను సందర్శించారు. సంబంధిత రెవెన్యూ, ఎన్‌టీపీసీ అధికారులతో కలిసి భూసర్వే వివరాలను సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం పునరుత్పత్తి శక్తి వనరుల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తోంది. సోలార్ ప్రాజెక్టులు ఏర్పాటు అయితే స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూడా ఇవి దోహదం అవుతాయి" అని తెలిపారు. ఏపీ నేషనల్ హరిత నెట్ క్యాప్ మరియు ఎన్‌టీపీసీ సంయుక్తంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టులో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా విద్యుత్ ఉత్పత్తి జరగనుందని చెప్పారు. పట్టా భూములు, డీకేటీ భూములు, ప్రభుత్వ భూములపై ఈ సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణం జరగనుందని, లీజు పద్ధతిలో ఎకరాకు రూ.30,000 చెల్లించబడతుందని, ప్రతి రెండేళ్లకోసారి లీజు మొత్తంలో 5 శాతం పెరుగుదల ఉంటుందని వివరించారు. ప్రభుత్వ భూములను అనధికారికంగా సాగు చేసుకుంటున్న రైతులకు ఎటువంటి పరిహారం అందదని స్పష్టం చేశారు. ఈ సందర్శనలో ఆర్డీవో వీవీఎస్ శర్మ, తహసీల్దార్ దేవేంద్ర నాయక్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ పరిశోధనా కేంద్రం సందర్శన

విశాలాంధ్ర-కదిరి : వ్యవసాయ పరిశోధనా కేంద్రాన్ని కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ సందర్శించారు. శాస్త్రవేత్తలతో మాట్లాడుతూ పంటల సాంకేతికతలు, రైతుల కోసం నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. పంట ప్రదర్శన క్షేత్రాలు, ప్రయోగశాల,విత్తన యూనిట్లు పరిశీలించి,ఆధునిక పద్ధతులపై ఆరా తీశారు. పంటల ఉత్పాదకతను పెంపొందించడంలో సహాయపడాలన్నారు. మరిన్ని సాంకేతిక ఆవిష్కరణలు రైతులకు అందించాలని సూచించారు. ఆర్డీవో వీవీ శర్మ, తహసీల్దార్ మురళీకృష్ణ, వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంగా ఉంటేనే కార్మికుల సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో ఎన్జీవో హోమ్‌లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషియన్స్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగు మధు హాజరయ్యారు. కార్యక్రమంలో కార్మికుల సమస్యలు గురించి చర్చించారు. కార్మికుల గురించి వారికీ ఏ సమస్య వచ్చిన ఏఐటియుసి కార్మిక సంఘం, సిపిఐ కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఐక్యమత్యంగా ఉన్నప్పుడే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్స్, అండ్ ఎలక్ట్రీషియన్ కార్మిక సంఘం అధ్యక్షులు, గోవిందరాజు, కార్యదర్శి లక్ష్మనారాయణ, తాజుద్దీన్, సుబ్బు, ప్లంబర్ కార్మికులు మసూద్, చిన్న, జనార్ధన్, పీరా, సురేంద్ర, ఓబులేస పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్.. ఏఈ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కదిరిగేటి వద్ద ఆర్అండ్‌బి వర్క్ పనులు ఉన్నందున, మార్కెట్ యార్డ్ సబ్‌స్టేషన్లో మరమ్మత్తులు ఉన్నందున ఈనెల 17వ తేదీ అనగా శుక్రవారం ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జునేద్. తెలిపారు. ఆర్ఎస్టీ వర్క్ అత్యవసరముగా ఉన్నందున, సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు ఉన్నందున శాంతినగర్, శారదానగర్, చంద్రబాబునగర్లలో ఉదయం 8:30 నుంచి 2 గంటల వరకు సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

జీఎస్టీ తగ్గింపు వినియోగించుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో కాలేజీ సర్కిల్ నుండి ఎర్రగుంట సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్టీవో రాణి, పుట్టపర్తి ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ చందు మాట్లాడుతూ రవాణా రంగంలోనూ, వాణిజ్య పన్నుల విభాగంలో 28 శాతం నుండి 18 శాతానికి జీఎస్టీ తగ్గింపు జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలు వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పట్టణంలోని రవాణా షోరూం యాజమాన్యం, సిబ్బంది, ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోపణల్లో ఒక్కటి నిరూపించినా రాజకీయాలు మానుకుంటా

విశాలాంధ్ర-పుట్టపర్తి : మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నాపై చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటి నిరూపించిన శాశ్వతంగా రాజకీయాలకు స్వస్తి పలుకు తానని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సవాలు విసిరారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, బుధవారం శ్రీధర్ రెడ్డి అనవసర ఆరోపణలు చేశాడన్నారు. గత ఐదేళ్లలో ఎమ్మెల్యేగా నీవు చేసిన అక్రమాలు అవినీతి పాపాలు పుట్టపర్తి ప్రజలు ఇంకా మరిచిపోలే దన్నారు. భూ దందాలు, బిల్డర్ లతో సాగించిన వసూళ్లు, ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యం రవాణా, గంజాయి స్మగ్లింగ్, గ్యాంబ్లింగ్, రౌడీయిజం, ఇవన్నీ వైసిపికి పేటెంట్ హక్కులు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గంలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు జరుగుతున్నా యన్నారు. శాంతి భద్రతలతో ప్రజలు ప్రశాంతంగా జీవితం గడుపుతున్నా రన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడే నియోజక వర్గంలో 193 చెరువులకు నీరు నింపడానికి 4.45 కోట్లతో డిపిఆర్ తీసుకువస్తే ఐదేళ్లు ఏమీ చేయలేని నీవు ఏనాడూ అసెంబ్లీలో మాట్లాడని నువ్వు కూటమి ప్రభుత్వాన్ని విమర్శిం చడం విడ్డూరంగా ఉందన్నారు. కల్తీ మద్యం వైసిపి హయాంలో వరదల పారించి, సామాన్యులను బలి తీసుకున్నది మీ ప్రభుత్వం కాదా అని విమర్శించారు.

26న ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఈనెల 26వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంక దారి మోహన్, క్యాంపు చైర్మన్లు పోలా ప్రభాకర్, షేక్ చాంద్ భాషా తెలిపారు. కరపత్రాలను స్వాతి క్లినిక్‌లో విడుదల చేశారు. దాతలుగా కీర్తిశేషులు డాక్టర్ సింగనమల నాగమణి జ్ఞాపకార్థం, అదేవిధంగా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యూరాలజిస్ట్, గైనకాలజిస్ట్, చిన్నపిల్లల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్, దంత వైద్య నిపుణులు, ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు, జనరల్ సర్జన్, ఆప్తాలమిక్ అసిస్టెంట్లు తదితర వైద్యులు పాల్గొంటారని, మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9440248192కు గాని, 9959331224 కు గాని 9652587376 కు గాని సంప్రదించాలని తెలిపారు.

కోటి సంతకాల పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-నల్లమాడ : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గురువారం పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల 'ప్రజా ఉద్యమం' పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం చారుపల్లి, యర్రవంకపల్లి, వేళ్లమద్ది,రెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించారు. మెడికల్ కళాశాలను ప్రవేటీకరణ ఆలోచన ఉపసంహరించు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం జగన్ మోహన్‌రెడ్డి వైద్య విద్యార్థులకు న్యాయం చేశారని గుర్తు చేశారు. నవంబర్ 22వ తేదీ వరకూ సంతకాల సేకరణ కొనసాగుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్త ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైనేజ్ సమస్యను పరిష్కరించండి, లేకపోతే పనులు అడ్డుకుంటాం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ పంచాయతీలో నెలలుగా కొనసాగుతున్న డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గురువారం 13వ వార్డు మహిళలు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం అధికారులు మరియు పంచాయతీ సిబ్బందికి వినతిపత్రాలు అందజేశారు. మహిళలు మాట్లాడుతూ "మెయిన్ రోడ్‌పై కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువల నుంచి వచ్చే మురికినీరు మా కాలనీ గుండా ముదిగుబ్బ చెరువులోకి చేరుతుంది. దీంతో దుర్వాసన, దోమల సమస్య తీవ్రంగా పెరిగింది" అని తెలిపారు. తమ కాలనీలో పాడైపోయిన కాలువలను విస్తరించి డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో మెయిన్ రోడ్‌లో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఋషి విద్యాలయంలో చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డీ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ స్వరూ కిరణ్ స్వరూప సింగ్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి త్రీ మోడల్‌లో శిశు కేంద్రీకృత విద్యాబోధనను అందిస్తూ, వ్యక్తంకర ,వ్యక్తం తగ్గత భేదాలను గుర్తిస్తూ వినూత్న బోధన చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకను వెలికి తీయించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిఏఓ రవీంద్ర, ఏఓ రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

17న కేంద్ర రైల్వే, జల వనరుల శాఖామంత్రి సోమన్న పర్యటన

విశాలాంధ్ర-అగళి : మడకశిరలో ఈనెల 17న శుక్రవారం పర్యటించనున్న కేంద్ర రైల్వే జల వనరుల శాఖా మంత్రి సోమన్న పర్యటన ను విజయవంతం చేయాలని జెడ్పిటిసి ఉమేష్ మండల్ పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి సింగిల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. ఆహ్వానం మేరకు శుక్రవారం సోమన్న రాయదుర్గం-తుమకూరు రైల్వే పనుల పురోగతిని నేరుగా పరిశీలించేందుకు పావగడ మడకశిరలను సందర్శించనున్నారు.

ఉదయం మడకశిర మీదుగా పావగడకు వెళ్లే సందర్భంలో మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి స్వగృహానికి చేరుకొని అనంతరం పావగడలో పనుల పురోగతిని పరిశీలించి మధ్యాహ్నం 01.00 గంటకు మడకశిర పట్టణ సమీపంలో జరుగుతున్న రైల్వే పనులను పరిశీలిస్తారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి బెంగళూరుకు తిరుగు ప్రయాణం కానున్నారు. కూటమి నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు మాజీ జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ వార్డ్ మెంబర్లు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రపంచ ఆహార దినోత్సవంను గురువారం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శన గావించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి పాఠశాల డైరెక్టర్లు శెట్టిపి పద్మ, శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జింక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండవలెనని, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని తెలిపారు.

వాహనాలపైన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

విశాలాంధ్ర-హిందూపురం : స్థానిక చర్చి మైదానంలో గురువారం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అన్ని రకముల కంపెనీలకు సంబంధించిన వాహనాల మేళాను ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్‌కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, బాలాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల వాహనాలు, కార్లు, ట్రాక్టర్లు ఇలా వివిధ రకాల వాహనాలపై జీఎస్టీ తగ్గించినందుకు ప్రజలు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నారని పేర్కొన్నారు. ఆర్టీవో కరుణా సాగర్ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ ఇర్షాద్ అహమ్మద్, టీడీపీ నాయకులు శివ శంకర్, రామాంజినమ్మ, అజ్మతుల్లా, ఇందాద్, వాసు పాల్గొన్నారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నేలకోటప్ప

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నేలకోటప్ప గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. చిలమత్తూర్ మండలం నుండి గుడిబండ మండలానికి బదిలీపై రావడం జరిగిందని మండలంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తన బాధ్యతలను నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

సమస్యలు పరిష్కారానికే పల్లెబాట...

విశాలాంధ్ర-చిలమత్తూరు: దేమకేతపల్లి పంచాయితీ, వీరాపురం పంచాయతీ, తదితర గ్రామాలలో గురువారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య హాజరై పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో ప్రజల తో సమావేశపరిచి సమస్యలను తెలుసుకొని క్షుణ్ణంగా పరిశీలన చేసి సంబంధిత శాఖలతో ఫోన్ ద్వారా సంభాషణ చేసి సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు, దీంతో ఆయా గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ యాదవ్, అంజినప్ప, చెన్నమ్మ, గంగప్ప, లక్ష్మీ దేవమ్మ, వేణు, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోని నెహ్రూ నగర్‌కు చెందిన యువకుడు బుధవారం రాత్రి ఇంటిలోనే ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి చాకలి పవన్ కళ్యాణ్ 19, కుటుంబ ఇబ్బందులతో సతమతమవుతూ జీవితం పై విరక్తి చెంది ఇంటిలో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యువకుడు కూలి పనులు చేసుకుంటూ జీవించే వారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ మారుతి శంకర్ తెలిపారు.

రెవిన్యూ శాఖలో ఆ ముగ్గురు బదిలీ

విశాలాంధ్ర-చిలమత్తూరు,: స్థానిక ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయంలో గురువారం ఆర్డిఓ ఆనంద్ కుమార్ అదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ నేల కోటప్ప, గుడిబండ రెవెన్యూ కార్యాలయానికి, టేకులోడు వీఆర్వో అశ్వత్తప్ప రొద్దం రెవిన్యూ కార్యాలయానికి, వీరాపురం వీఆర్వో జ్యోతి లేపాక్షి రెవిన్యూ కార్యాలయానికి బదిలీ చేశారు, అయితే చిలమత్తూరు మేజర్ పంచాయతీ రెవెన్యూ కార్యాలయానికి ఎవరని నియమిస్తారో వేచి చూడాల్సిందే.

రిటైర్డ్ టీచర్ ఇంట్లో చోరీ
3 తులాల బంగారం అపహరణ

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే పూజారి వీధిలో నివాసముంటున్న రిటైర్డ్ టీచర్ శాంతమ్మ, ఇంటిలో బుధవారం రాత్రి చోరీ జరిగిన సంఘటన చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి తమ్ము బుధవారం ఉదయం ఇంటికి తాళం వేసి తమ బంధువులు ఉన్న కదిరికి వెళ్ళాము.ఆరోజు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంటికి వేసిన తాళం పగలగొట్టి అందులోకి ప్రవేశించి బీరువాను పగలగొట్టి అందులో ఉన్న బంగారు బ్రాస్లెట్ ఉంగరం వీటి విలువ మూడు తులాలు ఉన్నాయన్నారు. గురువారం ఉదయం చుట్టుపక్కల ఇళ్లవారు సమాచారం ఇవ్వడంతో తను వచ్చి చూసుకోక ఇవి చోరీకి గురయ్యాయి. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆసుపత్రిని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ ఫైరోజ్ బేగం..

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సేవల నాణ్యత, సిబ్బంది పనితీరును సమీక్షించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్వో) ఫైరోజ్ బేగం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత, రోగులకు అందిస్తున్న వైద్యసేవలు, ల్యాబ్, డెలివరీ రూమ్, ఫార్మసీ తదితర విభాగాలను సమీక్షించారు. అలాగే ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్ రిజిస్టర్లు, మాతా-శిశు విభాగం శుభ్రత, వ్యర్థాల నిర్వహణ పద్ధతులు వంటి అంశాలను కూడా పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను అడిగి వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. రోగులు సమయానికి మందులు అందుతున్నాయా, వైద్య సిబ్బంది స్పందన ఎలా ఉందన్న విషయాలను నేరుగా ప్రశ్నించారు. డీఎంహెచ్వో మాట్లాడుతూ, "ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే మా లక్ష్యం. ఆసుపత్రుల్లో శుభ్రత, పారిశుధ్యం తప్పనిసరి. గర్భిణీలు, వృద్ధులు, పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. మందులు అందుబాటులో లేకుండా ఒక రోగి కూడా వెనుదిరగకూడదు" అని సూచించారు. తదుపరి ఆసుపత్రి స్టోర్ రూమ్, మందుల గోదాం, కూల్ స్టోరేజ్ యూనిట్, వ్యర్థాల విభజన వ్యవస్థ, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ పద్ధతి కూడా తనిఖీ చేశారు. డ్యూటీలో గైర్హాజరైన సిబ్బందిపై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో డిప్యూటీ డీఎంహెచ్వో నాగేంద్ర నాయక్,మండల వైద్యాధికారి (ఎంఓ) డా. శంషీర్, సిహెచ్వో నాగలక్ష్మి, ఫార్మసిస్ట్ ప్రకాష్, ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్, సిబ్బంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఫైరోజా బేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి నందు కాన్పుల గదిని, వ్యాధి నిరోధక టీకాల గదిని స్త్రీలు పురుషుల వార్డులను పరిశీలించి, వ్యాధిగ్రస్తులతో వైద్య సేవలపై ఆరాతీశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత ఓబులరెడ్డిపల్లి నందు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ బత్రేపల్లిలో 104 ప్రోగ్రాంను కూడా పరిశీలించారు. సిబ్బంది ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్ పాల్గొన్నారు.

21న మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్లో ఈ నెల 21వ తేదీ పోలీస్ అమరవీరుల సంస్మరణ దిన సందర్భంగా తలసేమియా చిన్నారుల కోసం ధర్మవరం పోలీస్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రజిని హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్, రక్త బంధం ఆర్గనైజేషన్ నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బత్తలపల్లి లో తల సేమియా చిన్నారులు కు ప్రతినెల రక్తం ఎంతో అవసరం ఉందని, ఈ సందర్భంగా వారికి ఈ శిబిరం ద్వారా రక్తాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. కుల మతాలకు అతీతంగా రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని తెలిపారు. రక్తదానం చేస్తే వారికి పునర్జన్మను ప్రసాదించిన వారు దాతలు అవుతారని తెలిపారు. రక్తదానం చేయువారు సెల్ నెంబర్ 96 40034894కు గాని, 9052256659 కు సంప్రదించాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-బుక్కపట్నం: అండర్ 19 రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు బుక్కపట్నం విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు నరేంద్ర, విష్ణువర్ధన్ అండర్ 19 విభాగంలో అనంతపురంలోని ఆర్ డి టి స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి హాకీ పోటీలలో పాల్గొని అత్యుత్యము ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పిడి రామకృష్ణ ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

విశాలాంధ్ర, తాడిమర్రి : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం స్థానిక చెన్నకేశవ స్వామి దేవస్థానం దగ్గర గురు వారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి , స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి ,స్టేట్ జాయింట్ సెక్రెటరీ అగిలే శంకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి ధర్మవరం తాడిపత్రి నియోజకవర్గ పరిశీలకుడు నార్పల సత్యనారాయణ రెడ్డి మండల ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం పేద విద్యార్థుల అణిచివేతకు కుట్రచేస్తుందన్నారు మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ద్వారా కార్పొరేట్ వ్యవస్థను సమాజానికి పరిచయం చేసినట్లు అవుతుందన్నారు, ఇప్పటికే పట్టణ ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు కార్పొరేట్ వ్యవస్థలకి ఊడిగం చేస్తున్నాయన్నారు,తద్వారా వైద్యము అధిక ఖర్చుతో కూడుకుంటుందన్నారు కోటి సంతకాల పోస్టర్లను ఆవిష్కరించారు,

రోడ్డు ప్రమాదంలో పెద్దకోట్లవాసి మృతి

విశాలాంధ్ర, తాడిమర్రి : మండల పరిధిలోని పెద్దకోట్ల గ్రామానికి చెందిన గోగుల పెద్దన్న (56) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బంధువుల, గ్రామస్తుల వివరాలు.. మృతుడు వడ్డెర పని చేసుకుని జీవనం సాగించేవాడు. ఆయన బుధవారం పని నిమిత్తం ధర్మవరం వెళ్లి పని ముగించుకుని వస్తున్న సందర్భంలో బత్తలపల్లి గ్రామ శివారులోని అన్నపూర్ణ డాబా దగ్గర ఆటోను వెనక నుండి లారీ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఏడు గురు ప్రయాణికులకు తీవ్ర గాయా లయ్యాయి ఇందులో పెద్దకోట్ల గ్రామానికి చెందిన గోగుల పెద్దన్న ఒకడు. కుమారులు మెరుగైన చికిత్స అందించాల్సిన అవసరం ఉందని డాక్టర్ల ద్వారా తెలుసుకుని బెంగళూరుకు తీసుకువెళ్తుండగా మధ్యలోనే మృతి చెందాడు.

సర్వేని త్వరతిగతిన పూర్తి చేయండి

పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ

విశాలాంధ్ర-కొత్తచెరువు: గ్రామాల్లో సమీకృత సర్వేని అధికారులు త్వరిగతిన పూర్తి చేయాలని. పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ తెలిపారు. కొత్త చెరువులోనే ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం సమీకృత సర్వేని త్వరగా నిర్వహించాలని ఆదేశించిందని అందుకు అనుగుణంగా ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటిని సర్వే చేసి కొలతలను నిర్వహించి ఆన్లైన్లో మ్యాపింగ్ చేయాలన్నారు. వేగవంతం చేయాలని సూచించారు. అలాగే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వేణుగోపాల కాలనీలో రోడ్డుపైనే మురుగునీరు పరిశీలించారు. ఇలా అపరిశుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని తక్షణమే ఇక్కడ మురుగునీరు తొలగించి కాలువ పనులకు ఉన్నతాధికారులను సంప్రదించి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాలాంజనేయులు, ఎంపీడీవో నటరాజు, ఈవోఆర్‌డి అశోక్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ ఈవో జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

జన సమర్థ్ పోర్టల్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రొళ్ల: కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రమణకుమార్ వారి సహకారంతో జన సమర్థ పోర్టల్‌పై ఆర్.బి.ఐ.సి.ఎఫ్.ఎల్ కౌన్సిలర్‌లు అశోక్ ఫీల్డ్ లెవెల్ అధికారులకు అవగాహన నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ శక్తి భవనంలో ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి అధ్యక్షతన జన సమర్థ పోర్టల్ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన సమర్థ్ పోర్టల్ ద్వారా ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన ప్రధానమంత్రి ముద్ర యోజన,వీవర్స్ ముద్ర యోజన పీఎంఈజీపీ,సూర్య ఘర్ యోజన,పీఎం స్వానిధి తదితర రుణాలకు సులభంగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు అదేవిదంగా ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ నాగేంద్ర పోర్టల్ వినియోగంపై అవగాహన కల్పించారు రైతులు సూర్యఘర్ యోజన ద్వారా రాయితీతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకోవడం వల్ల రైతులకు విద్యుత్ బిల్లులు తగ్గుతాయని వివరించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం,చేనేత ముద్ర యోజన,సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సాహకాలపై వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ నిజాముద్దీన్ ఏపీజీబి బ్యాంక్ మేనేజర్ చేతన్ ఆర్.బి.ఐ.సి ఎఫ్.ఎల్ కౌన్సిలర్,నాగేంద్ర శృతి వెలుగు ఏపీఎం నాగరాజు, పంచాయతీ కార్యదర్శి పరమేష్ సీసీలు, భీమరాజు, రంగప్ప, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనంతో పర్యావరణ పరిరక్షణ

తహసిల్దార్ శ్రీనివాసుల రెడ్డి, ఎస్ఐ మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: పచ్చదనంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని తహసిల్దార్ శ్రీనివాసుల రెడ్డి, ఎస్ఐ మల్లికార్జున రెడ్డి లు పేర్కొన్నారు. " కోటి మొక్కలతో గ్రీన్ శ్రీ సత్యసాయి" కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో రెవిన్యూ, ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీఓ శివరాం ప్రసాద్ రెడ్డి, ఏపీఓ మంజుల మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కోటి మొక్కలతో గ్రీన్ శ్రీ సత్య సాయి జిల్లాగా ఆవిర్భ విస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివరాం ప్రసాద్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాసులు రెడ్డి, ఏపీఓ మంజుల, డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ కమల్ రోహిత్, ఈసీ షెక్షావలి, టెక్నికల్ సిబ్బంది ఆంజనేయులు, ఈశ్వర్, సాయినాథ్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఆరోగ్య సిబ్బంది శ్యామల, ఇందిరమ్మ, రామ క్రిష్ణమ్మ, ఉపాధి హామీ ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 17, అక్టోబరు 2025

రోగులకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు శ్రీ సత్య సాయి సేవ సమితి -2, పిఆర్టి సర్కిల్, సుబ్బదాసు భజన మందిరం వారు దాదాపు 150 మందికి పాలు, బ్రెడ్, బిస్కెట్లను పంపిణీ చేశారు. " దాతగా పెనుకొండ విఆర్ఓ బాలయ్య నిర్వహించినందున ఆసుపత్రి సూపరెండెంట్ తిప్పేంద్ర నాయక్ అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలకు దాతలు కూడా ముందు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న సందా రాఘవ

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని సంధర రాఘవ మరోసారి తన దాతత్వం చాటుకున్నారు. 27వ వార్డు వైయస్సార్ కాలనీకి చెందిన చేనేత కార్మికురాలు అన్నం రాజేశ్వరి గుండెపోటుతో మృతి చెందారు. ఐటీడీపీ టీం సభ్యులు ఆనంద్ రెడ్డి విషయం తెలియజేసిన వెంటనే చేనేత ప్రముఖులు టిడిపి నాయకులు సంద రాఘవ కు తెలియజేయగా, వారు అందుబాటులో లేనందున వారి తరపున రూ.10 వేల రాజేశ్వరి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఆ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో హరిప్రసాద్, తోట వాసుదేవరాయల్, వార్డు నాయకులు తిరుపాల్, నీరుగంటి రామచంద్ర ఉన్నారు.

అదృశ్యమైన గిరిజన మహిళ ఆచూకీ తెలపండి

బంజారా సంఘం జాతీయ నాయకులు పోలీసులకు విన్నపం

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం రూపానాయక్ తాండ గ్రామానికి చెందిన లీలాబాయి(45) అనే గిరిజన మహిళ దసరా పండగ రోజు నుంచి కనిపించకుండా అదృశ్యమైందని ఆ మహిళ ఆచూకీ కనిపెట్టాలని బంజారా సంఘం జాతీయ నాయకులు ఎస్కే కేశవ నాయక్ వజ్రకరూరు పోలీసులను కోరారు. గురువారం కేశవ్ నాయక్ తో పాటు రూపా నాయక తండాకి చెందిన ప్రజలు వజ్రకరూరు పోలీస్ స్టేషన్కు చేరుకుని మహిళ ఆచూకీ కనిపెట్టాలని ఎస్సై నాగస్వామి ని కోరారు. ఈ సందర్భంగా ఎస్.కె కేశవ్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ లీలాబాయి అనే మహిళ కూలి పని చేసుకుంటూ జీవన కొనసాగిస్తుందని భర్త హేమ్లానాయక్ అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉంటున్నారని ఈమెకు రమణమ్మ అనే కూతురు కూడా ఉందన్నారు. అయితే ఈ మహిళను పుట్టపర్తి మండలం రాచూ వారి పల్లి గ్రామానికి చెందిన లెక్కల సురేష్ అనే వ్యక్తి ఆగస్టు 5వ తేదీ నుంచి ఆమెతో ఫోన్ సంభాషణ చేస్తున్నట్లు తెలిసిందని ఆమెకు కూలి పని కల్పిస్తానని మాయ మాటలు చెప్పి తీసుకెళ్లినట్లు అనుమానాలు ఉన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. అయితే పోలీసులు సురేష్ ను అదుపులోకి తీసుకొని మూడు రోజులు గడుస్తున్నా గిరిజన మహిళ ఆచూకీ మాత్రం కనిపెట్టలేకపోతున్నారని తెలిపారు. సురేష్ మీదే మాకు అనుమానాలు ఉన్నాయని పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపడం లేదని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ఇందులో జోక్యం చేసుకొని లీలా బాయ్ ఆచూకీ కనిపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు తులసీదాస్ నాయక్, సుబ్రహ్మణ్యం నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థి జ్ఞాపకశక్తిని పెంచుకోవాలి..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: చదువుకునే ప్రతి విద్యార్థి జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రేమానంద రెడ్డి గారు అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర విద్యాలయంలో కరస్పాండెంట్ జయం పనింద్ర ఆధ్వర్యంలో 9,10 తరగతుల విద్యార్థులకు మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలి అనే అంశాల పై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రేమానందరెడ్డి తో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపణలో బ్రహ్మానంద రెడ్డి గారు మాట్లాడుతూ ..... ప్రతి విద్యార్థి పరీక్షల సమయంలోనే ఎక్కువగా ఒత్తిడికి గురవుతుంటారని అన్నారు. ప్రతిరోజు విద్యార్థి ఏ రోజు వర్క్ ఆరోజే పూర్తి చేయాలని తెలియజేశారు. ప్రతి విద్యార్థి 6-8గంటలు నిద్ర అవసరం అన్నారు. విద్యార్థులు చదివేటప్పుడు 45-60 నిమిషాలకు ఒకసారి 5-10 నిమిషాలు బ్రేక్ తీసుకోవాలన్నారు.ప్రతి రోజు విద్యార్థులు నడవడం, నీళ్లు త్రాగడం, గాలి పీల్చడం ఉదయం సమయంలో చేయాలన్నారు. ప్రతి విద్యార్థి టైం టేబుల్ ని పాటించాలని, రోజుకు 24 గంటలు ఉంటే అందులో 6-8 గంటలో నిద్ర,16గంటలు సమయం మిగిలి ఉంటుంది... 16గంటలను వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి విద్యార్థి తమకు ఒత్తిడి అనిపించే అంశాలను ముందుగా తల్లీ దండ్రులకు లేదా గురువులకు లేదా స్నేహితులతో పంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి వ్యాయామం తప్పనిసరిగా చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ , పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

పొలాలకు వెళ్లే రహదారిని మరమ్మత్తు చేయించండి

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామంలో పొలాలకు వెళ్లే రహదారులను మరమ్మత్తు చేయించాలని ఎంపీడీఓ బి.విజయలక్ష్మిని గ్రామ రైతులు కోరారు. బుక్కచెర్ల గ్రామ పంచాయతీలో పీఆర్ జేఈ కిషోర్, ఉపాధి పథకం ఏపీఓ సావిత్రి, ఈసీ మురళీతో కలిసి పర్యటించారు. గ్రామంలో మెయిన్ రోడ్డు నుండి నలల్లమ్మ గుడి వరకు కొత్తగా వేసిన బీటీ రోడ్డుతోపాటు గోకులం షెడ్లు నిర్మాణాలను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం నిధులతో మూడు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు వేయడానికి అంచనా మొత్తం సిద్ధం చేయాలని ఏపీఓ, ఈసీలను ఆదేశించారు. టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, తలారి ఓబిలేసు, కురుబ గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులేసు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం మండల విద్యాధికారి ఏహెచ్. గంగప్పకు ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ నాయకులు పొంచ జన్య శ్రీనివాసులు, అలమేన్ రియాజ్, వేణు ఇతర పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో మాధురి గుర్రం జాషువా అవార్డులు అందుకున్న ఎంఈఓ. గంగప్ప అందరి లోనూ కలిసిపోయేవాడని, ఎన్ని అవార్డులు ఇచ్చినను తక్కువేనన్నారు.

తగ్గించిన జిఎస్టి రేట్లపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల తగ్గించిన జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గురువారం ఉరవకొండలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రవాణా శాఖ అధికారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రవాణా వాహనాలపై జిఎస్టి భారీగా తగ్గిందని ప్రధానంగా కార్లు, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు కొనుగోళ్ల దార్లకు భారీగా ఊరట లభించిందన్నారు. 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి వజ్రకరూరు ఎంపీడిఓ శివాజీ రెడ్డి టీడీపీ జిల్లా నాయకులు రాయంపల్లి నాగరాజు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మారెన్న మాజీ సర్పంచ్ గోవిందు, టిడిపి నాయకులు బోక్కసం రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యం కోసమే పారిశుధ్య కార్యక్రమాలు..

విశాలాంధ్ర-హిందూపురం : తూముకుంట పంచాయతీ దేవరపల్లి గ్రామంలో గురువారం పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ, ప్రజా ఆరోగ్య నిమిత్తం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురికి కాలువలు శుభ్రం చేయడం, ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ సున్నం చల్లించడం, మురికి కాలువలు ఇరువైపులా పిచ్చి మొక్కలు మొలవకుండా, పిచ్చి మొక్కలు తొలగించడం, విధులు శుభ్రం చేయుటతో పాటు అనేక పారిశుధ్య కార్యక్రమంలో చేపడుతున్నామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ అదరపు పాల్గొన్నారు.

అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త మృతి..

విశాలాంధ్ర-చిలమత్తూరు : మండల పరిధిలోని పాత చామలపల్లి గ్రామంలో గురువారం తెలుగుదేశం పార్టీ కార్యకర్త.వడ్డీ సురేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకుడు జి.లక్ష్మీనారాయణ యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో. వారి కుటుంబానికి.. పార్టీ అండగా ఉంటుందని. భరోసా ఇచ్చారు.

జిఎస్టి సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాన్ని మండలం పరిధిలోని దుద్దే బండ గ్రామపంచాయతీలో పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని 6, 7,8, వార్డులలో నిర్వహించారు. ఎమ్మార్వో స్వాతి మండల స్థాయి అధికారులు మండల కన్వీనర్ దండు ఈశ్వర్ ప్రసాద్, పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్, మాజీ ఎంపీపీ కేశవయ్య, మాజీ జడ్పీటీసీ లు నాగలూరు నారాయణ స్వామీ, శ్రీనివాసులు, మునుమడుగు వెంకట రాముడు సింగిల్ విండో ప్రెసిడెంట్ పోతి రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సూర్య నారాయణ, సోమశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ ఆదిశేషు పాల్గొన్నారు.

ఘనంగా యత్తప్పస్వామి క్షీరోత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: జి.జి హట్టి రత్నగిరి గొల్లహట్టి,నసేపల్లి గొల్లహట్టి, రొళ్ల గొల్లహట్టి గ్రామాల్లో వెలిసిన యాదవుల ఆరాధ్య దైవం యత్తప్పస్వామి, చిత్ర లింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం క్షీరోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఉదయం గొర్రెలు, ఆవులను కల్లం వద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లి యత్తప్పస్వామి, చిత్రలింగేశ్వర స్వామి వారి ప్రతిమను పాలతో అభిషేకించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం డబ్బు వాయిద్యాలతో ఆలయం వద్దకు చేరుకొని ప్రదక్షిణలు చేసి పాలతో స్వామివారిని అభిషేకించారు మూలవిరాట్ ను వెండి బంగారు ఆభరణాలు పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.రాత్రి ప్రాకారోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సింగల్ విండో ప్రెసిడెంట్ దాసరెడ్డి కుంచిటిగా ఒక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండు రంగప్ప, టీడీపీ మండల కన్వీనర్ జి.కె ఈరన్న ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ , టీడీపీ మండల ఉపాధ్యక్షుడు ఉగ్రేగౌడు వైస్ సర్పంచ్ రాజు, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్,యూనిట్ ఇన్చార్జ్ హేమంత్ కుమార్ పాల్గొన్నారు..

శరవేగంగా ముస్తాబవుతున్న ఎంజేపీ జూనియర్ కళాశాల

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాల శరవేగంగా ముస్తాబౌతుంది. 2014 - 19 మధ్యలో అప్పటి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ల ప్రత్యేక చొరవతో జూనియర్ కళాశాల మంజూరు చేయించి టెండర్ ద్వారాభవన పనులు ప్రారంభించారు. అప్పట్లో పనులు జరుగుతున్న సందర్భంలో సార్వత్రిక ఎన్నికలు సమీపించి 2019-2024 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి రావడం తదనంతరం ఎం జె పి జూనియర్ కళాశాల పనులు చేయకపోవడంతో అర్ధాంతంగా ఆగిపోవడం జరిగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మడకశిర ప్రకటించిన క్రమంలో ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం జె పి జూనియర్ కళాశాల పనులకు నిధులు కేటాయించడంతో శరవేగంగా కళాశాల పనులు జరుగుతున్నాయి. 2026-2027 విద్యా సంవత్సరానికి కళాశాల ముస్తాబయి కళాశాల ప్రారంభోత్సవం జరుగుతుందని. మండలంలోని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆకలి కేకలు ఆపడం అందరి బాధ్యత..

విశాలాంధ్ర-పెనుకొండ: పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 లు సంయుక్తంగా ప్రపంచ ఆహార దినోత్సవ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ప్రిన్సిపల్ డా కె జయప్ప అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ నేటికీ ప్రపంచవ్యాప్తంగా ఏటా 150 కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతోందని అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 68 కోట్ల మంది ప్రజలు ఆకలితో అలమటించడం విచారకరమని తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని నానుడి అంటే ఆహారం యొక్క విలువ ఏమిటో ఈ రెండు సూక్తులు తెలియజేస్తాయని విద్యార్థులకు సూచించారు. కావున ప్రతి విద్యార్థి, పౌరుడు ఆహార వృధాను అరికట్టి ఆకలి కేకలను ఆపాలని తద్వారా దేశ ప్రగతిలో ప్రతి యువత పాలుపంచుకోవాలని కోరారు. జంతు శాస్త్రం విభాగాధిపతి హరీష్ బాబు ప్రసంగిస్తూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రోగ్రామ్ అధికారి డా ప్రతాప్ ప్రసంగిస్తూ యువత ప్రకృతి వ్యవసాయము ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించడం వైపు మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డా.యశోద రాణి, ఎన్సిసి అధికారి హరిప్రసాద్, తెలుగు అధ్యాపకులు రామన్న, నింగప్ప, నాగేష్ గౌడ్ మమత లలిత చంద్రమోహన్ తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం...

విశాలాంధ్ర-తాడిపత్రి : పెద్దపప్పూర్ మండల కేంద్రంలోని పప్పూరు హైస్కూల్లో గురువారం ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ్ కుమారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ రవికుమార్ హాజరయ్యారు. గురువారం ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాల గూర్చి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల వల్ల మహిళలు అనారోగ్య పాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. కావున సమాజంలో ప్రతి ఒక్కరు బాల్య వివాహాలను అరికట్టడానికి కృషి చేయాలని సూచించారు. సూపర్వైజర్ విజయ్‌కుమారి మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన అంతర్జాతీయ బాలికల దినోత్సవం నుండి 18వ తేదీ వరకు బాల్య వివాహాలపై, లింగ వివక్షతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం లింగ వివక్షత, బాల్య వివాహాలపైన విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ షేక్ ఖాదర్, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థినిలు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలిక విద్యతోనే అభివృద్ధి సాధ్యం

డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్

విశాలాంధ్ర-ఉరవకొండ: బాలిక విద్యతోనే అభివృద్ధి సాధ్యమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ తెలిపారు.గురువారం వజ్రకరూరు మండలం చిన్నహొతూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ బాలిక విద్య వల్ల ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుంది బాలికలు బాగా చదువుకోవాలని తెలియజేశారు. బాలికలు చదవడం వల్ల సమాజం, ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని అంతేకాకుండా బాలికల పట్ల వివక్షత లేకుండా విద్యా ఉద్యోగ అవకాశాలలో సమాన అవకాశం ఉంటుందన్నారు. బాలికలు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బాలికలే దేశ అభివృద్ధికి మూలం అని తెలియజేశారు. ఆరోగ్య విస్తీర్ణ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ బాలికను చదివిద్దాం బాలికను ఎదుగునిద్దాం అని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని, పద్మజా, విజయలక్ష్మి, వైద్య ఆరోగ్య అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీలు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-పుట్టపర్తి : కెనరా బ్యాంకు సౌజన్యంతో గ్రామీణ స్వయం శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువకులకు ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ శాంతి ప్రియ తెలిపారు. గురువారం ఆమె ఒక పర్యటన విడుదల చేస్తూ, 31 రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణకు 19 నుంచి 24 సంవత్సరాలు వయస్సు గల నిరుద్యోగులు అర్హులన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించబడతాయన్నారు. ఈ శిక్షణ బ్రాహ్మణపల్లి, పుట్టపర్తిలో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, నాలుగు ఫోటోలు, బ్యాంక్ పాస్ బుక్కు జిరాక్సుతో పాటు దరఖాస్తులను కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ బ్రాహ్మణపల్లి, పుట్టపర్తిలో ఇవ్వవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 9705091727 అనే ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.

సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండలంలోని ధనియానిచెరువు గ్రామానికి చెందిన రైతు నారాయణ సాగుచేసిన మినుము, కంది, వేరుశనగ పంట పొలాలను ఈ-పంట నమోదు పరిశీలనలో భాగంగా సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "సేంద్రీయ ఎరువుల వినియోగం ద్వారా మట్టి సారం నిలిచి పంటలకు అధిక దిగుబడి లభిస్తుంది. రైతులు ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అవలంబించడం ద్వారా వ్యయాలు తగ్గించుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుంది" అని తెలిపారు. అలాగే సూక్ష్మ నీటి సేద్యం పద్ధతులు, పప్పు దినుసుల సాగు అవసరం, సేంద్రీయ ఎరువుల ప్రాముఖ్యతపై రైతులతో ముఖాముఖి చర్చించారు. అనంతరం ఈ-పంట నమోదు ప్రక్రియను అక్కడి ఎంపీఈఓ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీవీఎస్ శర్మ, ఏడీఏ సనావుల్లా, తహసీల్దార్ దేవేంద్ర నాయక్, ఎంఏఓ లోకేశ్వర రెడ్డి,వీఆర్వో అనూష, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-ఉరవకొండ: క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ ఆరోగ్య వైద్యాధికారి రమణ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆదినారాయణ అధ్యక్షతన క్షయ వ్యాధి నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్యాధికారి మాట్లాడుతూ క్షయ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంవల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యాధి ప్రాథమిక దశలోనే చికిత్స పొంది రెగ్యులర్‌గా మందులు తీసుకుని, సరైన పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధిని నివారించవచ్చన్నారు. క్షయవ్యాధి బ్యాక్టీరియా ద్వారా వస్తుందని తెలిపారు. గళ్ళ పరీక్షల్లో వ్యాధి ఉందని నిర్ధారణ.. ఆరు నెలల పాటు మందులు వాడాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకుంటే క్షయ వ్యాధి వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. క్షయ వ్యాధిపై విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం అధినేత నీలి వెంకటేశులు, అధ్యాపకులు ఎం. సుధాకర్, రామాంజనేయులు, సీతారాం గుప్తా, ప్రభాకర్, నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టి తగ్గింపుపై ర్యాలీ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సూపర్ జీఎస్టీ సూపర్ తగ్గింపు కార్యక్రమం ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఆర్టిఓ వసంత బాబు అన్నారు. గురువారం కళ్యాణదుర్గంలో సూపర్ జీఎస్టీ సూపర్ తగ్గింపు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో మరింత అవగాహన కోసం ఇలాంటి కార్యక్రమాలు ఊరు వాడ నిర్వహించాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ రమేష్, మోటారు వెహికల్ ఇన్స్పెకర్ లహరి, సిబ్బంది పాల్గొన్నారు.

వీధి లైట్ల సమస్య తీర్చిన జనసైనికులు

విశాలాంధ్ర-యాడికి: జనసేన మండల అధ్యక్షుడు కోడిసునీల్ కుమార్ ఆధ్వర్యంలో వెంగమ నాయుడు కాలనీ లో గురువారం వీధిలైట్ల సమస్యతో కాలనీవాసులు ఇబ్బంది పడుతుండడంతో కాలనీ సమస్య తెలుసుకున్న జన సైనికులు పంచాయతీ బోర్డు వీధిలైట్లు సిబ్బందిని పిలిపించి ప్రతి ఒక్క స్తంభానికి వీధిలైట్లు చెక్ చేసి వీధి లైట్లు ఏర్పాటు చేశారు, కాలనీవాసులు జనసేన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యాడికి మండల జనసేన ప్రధాన కార్యదర్శి మధు ఆచారి, పెనుగొండ నాగభూషణం, వేల్పుల మల్లికార్జున సోమ రాజేష్ పాల్గొన్నారు.

18న తిరుపతిలో ధన్వంతరి జయంతి

విశాలాంధ్ర-యాడికి: భారత సంస్కృతిక జీవన ప్రయాణంలో భాగమైన యాడికి మండల నాయి బ్రాహ్మణ సోదరులతో కలిసి బిజెపి ఆధ్వర్యంలో ధన్వంతరి విజయ సంజీవిని సర్వం పేరుతో సంజీవనం - సంగీతం నాయి బ్రాహ్మణ సమాజంతో కలిసి "ఈనెల 18న శనివారం తిరుపతి గాంధీ భవన్ లో నిర్వహిస్తున్నట్లు బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ గురువారం ప్రకటన లో పేర్కొన్నారు ఇప్పటికే రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ నాయకులు కళాకారుల సమావేశాలు నిర్వహించి అందరిని అసంఘటితం చేస్తామని ఈ కార్యక్రమం పోస్టరును నాయి బ్రాహ్మణుల నాయకులు భజంత్రీ నాద సర్వ కళాకారులు చేతి వృత్తి వారు భజన బృందం ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .

సమస్యలు పరిష్కరించండి

ఎంపీపీ బొంబాయి ఉమాదేవి

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని మండల సమావేశం భవనంలో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి అధ్యక్షతన గురువారం ప్రజా ప్రతినిధులు అధికారులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల సంబంధిత అధికారులు తమ శాఖలో జరుగుతున్నా అభివృద్ధి, పనుల గురించి చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బొంబాయి ఉమాదేవి మాట్లాడుతూ మండలంలోని జాతీయ ఉపాధి హామీ కూలీలకు వేతనాలు ఇవ్వని ఫీల్డ్ అసిస్టెంట్లకు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పేర్కొన్నారు. మండలంలోని ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించాలని సమావేశంలో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర్రాజు, వైస్ ఎంపీపీ చెన్నప్ప, ఏవో నాగేశ్వర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, ఐసిడిఎస్ సూపర్వైజర్లు శంషాద్ బేగం విజయ్ కుమారి, ఏపీవో మద్దిలేటి, తూట్రాల పల్లె సర్పంచ్ సంజీవ రాయుడు. ఎంపీటీసీలు ఎంపీటీసీలు వెంకట నాయుడు పాల్గొన్నారు